క్లుప్తంగా

దేవాలయానికి విరాళం



ముషీరాబాద్: దేవాలయాల్లో దైవచింతనతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బిజ్జిశత్రు అన్నారు. రాంనగర్ డివిజన్ మెడిబావి బస్తీలో నల్లపోచమ్మ దేవాలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో చరిత్రాత్మకమైన మెడిబావి బస్తీలోని నల్లపోచమ్మ దేవాలయానికి ఎంతో శక్తి ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారి దేవాలయాన్ని పునర్నిర్మిస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధునాతన పద్ధతితో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ నేతలు రాజు, మహ్మద్ ఖాదీర్, సురేష్, రావుల శ్రీకాంత్, రామ్ తదితరులున్నారు.

సన్మానం



సన్మానిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి

ముషీరాబాద్: ఏఎంఎస్ ఆసుపత్రి సూపరింటెండ్‌గా డాక్టర్ ఎస్.కృష్ణారెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్‌రెడ్డి ఎస్.కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగంలో మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

యువత జీవితాన్ని చిదిమేస్తున్న డ్రగ్స్



అవగాహన కార్యక్రమంలో పద్మాకమలాకర్

చిక్కడపల్లి: యువత జీవితాన్ని డ్రగ్స్ చిదిమేస్తున్నాయని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ ఇండియా అధ్యక్షురాలు హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ ఆధ్వర్యంలో మంగళవారం యువత–డ్రగ్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గెలుపోటములను సమంగా చూడటం, భావోద్వేగాల నియంత్రణ, క్రీడాస్ఫూర్తి మొదలైనవి చిన్నప్పటి నుంచి ఆటల ద్వారా సాధ్యమవుతుందన్నారు. జి.కృష్ణవేణి, స్వరూపరాణి, సాయిప్రభాత్, నితీష్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధనలక్ష్మికి టీవీ అవార్డు



కాచిగూడ: ఫేమస్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకాన్ అవార్డు వేడుకల్లో ప్రముఖ సంఘ సేవకురాలు ధనలక్ష్మి ఫేమస్ టీవీ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను స్వచ్ఛందంగా అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు అండలేని మహిళలకు ఆమె బాసటగా నిలిచారన్నారు. ప్రముఖ నటుడు డాక్టర్ సుదర్శన్, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ యాదయ్య, మాధవి, డాక్టర్ ఎల్లారి శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, డాక్టర్ పైడి అంకయ్య, నల్ల రాధాకృష్ణ, జయసింహ, డాక్టర్ ముప్పరం ప్రకాశం, విష్ణు, లయన్ రజితాలహరి తదితరులు పాల్గొన్నారు.

యువతలో భక్తిభావం పెరగాలి



ప్రొఫెసర్ శ్రీదేవిని సన్మానిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: యువతలో భక్తిభావం పెరగాలని పోలీస్‌శాఖ ఏసీపీ తేజావత్ రామదాస్ అన్నారు. మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తిసంగీత కార్యక్రమం మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో జరిగింది. నటీమణి ప్రొఫెసర్ శ్రీదేవిని సన్మానించిన అనంతరం రామదాస్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావనతోనే సమాజంలో మంచి పెరుగుతుందన్నారు. గాయకులు ఆలపించిన గీతాలు శ్రోతలను భక్తి సాగరంలో ముంచెత్తాయి. నిర్వాహకులు గాంధీ, దామోదర్, రాజగోపాల్, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి కల్యాణోత్సవం



చాదర్‌ఘాట్ రేణుక ఎల్లమ్మ తల్లి



వేడుకల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్



గోల్నాక కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కాచిగూడ: చాదర్‌ఘాట్ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. మంగళవారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని కల్యాణ వేదిక ప్రాంగణానికి తీసుకొచ్చిన అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. చిత్తా నక్షత్రయుక్త అభిజిత్ లగ్నంలో ఉదయం 12:01 గంటలకు అమ్మవారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. ఆలయం వద్ద ఎల్‌సీడీ తెరలను ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో కల్యాణాన్ని తిలకించారు.

- శివసత్తులు (శివభక్తులు) డప్పు చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ.. వచ్చి బోనం సమర్పించారు.
- రంగురంగుల ముగ్గుల మధ్య అమ్మవారి చిత్రాన్ని ఆవిష్కరించి నిర్వహించిన పూజలను అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త, చైర్మన్ ఆరెల్లి అంజయ్య శేష వస్త్రాలతో కల్యాణోత్సవ దాతలను సత్కరించారు. హోంమంత్రి మహమూద్ అలీ, ఆరెల్లి సురేందర్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్ సామ రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోష్ మమతగుప్తా తదితరులు పాల్గొన్నారు.

'అమరుల ఆశయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ పాలన'



బహుజన లెఫ్ట్ ఫ్రంట్ సదస్సులో మాట్లాడుతున్న నల్లా సూర్యప్రకాష్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో అమరుల ఆశయాలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ అన్నారు. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా కొనసాగిస్తున్న ఆధిపత్య దోపిడీ విధానాలను ప్రశ్నించే అవకాశం లేకుండాపోయిందన్నారు. మంగళవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 95 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రొఫెసర్ మురళీమనోహర్, రవి, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ వీరస్వామి, పాండురంగాచారి, గండి వెంకట్, వనం సుధాకర్, పర్వతాలు, ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరిస్తున్న దృశ్యం



రక్తదాతలను అభినందిస్తున్న ఆర్టీసీ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వరప్రసాద్

నల్లకుంట: రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ(టీబీఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కె. సురేశ్‌చందర్‌రావు అన్నారు. పీవీ నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్, హెచ్‌డీఎఫ్‌సీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తాధ్వర్యంలో మంగళవారం పికెట్ బస్ డిపోలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ఆయన డిపో మేనేజర్ సత్యనారాయణతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. తలసీమియా రోగులతో పాటు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన చాలా మంది అభాగ్యులకు సకాలంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్‌కు దివంగత ప్రధాని పీవీ జీవిత చరిత్ర పుస్తకం, జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ ఎస్వీ సుధాకిరణ్, లాస్య, మధుకర్, యూనియన్ బ్యాంక్ ప్రతినిధి లక్ష్మణ్, సీహెచ్.మురళీకృష్ణ, జేబీఎస్ ఎస్సై, రెడ్‌క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా నిలవాలి..

కాచిగూడ: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆర్టీసీ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్టీసీ కాచిగూడ, బర్కత్‌పుర డిపోల ఆధ్వర్యంలో కాచిగూడ ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో రక్తదానశిబిరం నిర్వహించారు. సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి, గాంధీ జనరల్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడమే కాకుండా తోటి వారిని కూడా ప్రోత్సహించాలన్నారు. ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్ రవీందర్‌రెడ్డి, బర్కత్‌పుర డిపో మేనేజర్ పవన్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ నమ్రత తదితరులున్నారు.

త్వరలో న్యూ గాంధీనగర్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటు



బస్తీ దవాఖానా ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

రసూల్‌పురా: తిరుమలగిరి న్యూ గాంధీనగర్ బస్తీలో త్వరలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పి. శ్యాంకుమార్‌తో కలిసి మంగళవారం ఆయన బస్తీ దవాఖానా ఏర్పాటు చేసే కమ్యూనిటీహాల్‌ను పరిశీలించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న హయాంలో గాంధీనగర్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 13.90 లక్షలు కేటాయించిందని కానీ.. బీజేపీ నాయకులు అడ్డుకోవడంతో ఏర్పాటు కాలేదని ఈ సారి ఎవరు అడ్డుకున్న సహించేది లేదని తప్పని సరి బస్తీ దవాఖానా ఏర్పాటు చేస్తామని శ్రీనివాస్ అన్నారు. బోర్డు పరిధిలో మొత్తం 9 బస్తీ దవాఖానాలు మంజూరయ్యాయని దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ బస్తీవాసులు, ముప్పిడి మధుకర్, ప్రవీణ్‌యాదవ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేయాలి



వీసీకి వినతి పత్రం సమర్పిస్తున్న అధ్యాపకులు

సికింద్రాబాద్: కావాల్సిన విద్యార్హతలు, 20 ఏళ్లకు పైగా బోధన అనుభవం, యూనివర్సిటీ గురించి పూర్తి అవగాహన గల కాంట్రాక్టు అధ్యాపకుల పర్మనెంట్‌తోనే ఓయూ బలోపేతం అవుతుందని కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం చలో ఓయూ పిలుపు మేరకు కాంట్రాక్టు అధ్యాపకులు పాలన భవనం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వీసీని కలిసి పర్మనెంట్ విషయమై చర్చించారు. రిక్రూట్‌మెంట్ బోర్డు ఫైల్ పెండింగ్‌లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పట్లో ఓయూలో అధ్యాపక ఉద్యోగాల భర్తీ జరగదని, అధ్యాపకుల కొరతను తీర్చేందుకు ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేయాలని వీసీకి వినతి పత్రం ఇచ్చారు. జేఏసీ చైర్మన్ డా.పరుశురామ్, కన్వీనర్ డా.ధర్మతేజ, కోఆర్డినేటర్లు తాళ్లపల్లి వెంకటేశం, డా.రామ్మోహన్‌రావు, డా.విదిశా, డా.మహేశ్వరరెడ్డి, డా.తిరుపతి, డా. పరందాములు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అడిగితే ఇవ్వలేదని బీర్ బాటిళ్లతో దాడి

బౌద్ధనగర్: సెల్‌ఫోన్ అడిగితే ఇవ్వకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు బీర్ బాటిళ్లతో కొట్టి పరారైన ఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శంకర్ వివరాల ప్రకారం.. బాపూజీనగర్ ప్రాంతానికి చెందిన దుర్యోధన్ (30) మంగళవారం మూన్‌రాక్ బార్‌కు వచ్చి మద్యం తాగుతు న్నాడు. పక్క టేబుల్‌పై కూర్చున్న పలువురు దుర్యో ధన్‌ను ఒక్కసారి సెల్‌ఫోన్ ఇవ్వమని అడగడంతో అ తను ఇవ్వలేదు. మద్యంమత్తులో ఉన్న సదరు వ్యక్తు లు దుర్యోధన్‌పై బీరు బాటిళ్లతో దాడి చేసి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘట నా స్థలానికి చేరుకొని దుర్యోధన్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సీసీ కెమెరాల ఆధారంగా దాడికి పాల్పడిన గుర్తు వ్యక్తుల కోసం గాలిస్తున్నామన్నారు.

సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కవాడిగూడ: సీఎం కేసీఆర్ 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు రెడ్డి, వైశ్య కులాల్లోని పేదల సంక్షేమ, ఇతర సామాజిక పేదల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఓసీ సామాజిక సంఘాల సమైఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం దోమలగూడలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మరో ఐదునెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ఇచ్చిన హామీల మేరకు సీఎం ప్రత్యేక నిధులతో తక్షణమే రెడ్డి, వైశ్య కార్పొరేషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అన్ని రంగాల్లో అమలు చేయాలని సూచించారు. రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఓసీ ఐకాస జాతీయ సలహాదారులు కేశవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తంరావు, నర్సింహ్మారెడ్డి, జాతీయ అధ్యక్షుడు పశుపతి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణముదిరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

అంబర్‌పేట: దివంగత నగర మాజీ మేయర్ కె.కృష్ణస్వామిముదిరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరిముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గోల్నాకలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కృష్ణస్వామి కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో మంత్రి తలసాని ఏర్పాటు చేస్తానని ప్రకటించడంపై తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కృష్ణస్వామి 1956లో నగర పాలక సంస్థకు తొలిమేయర్‌గా ఎన్నికై తనదైన ముద్ర వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘం నాయకులు శంకర్‌ముదిరాజ్, తూర్పు రాంచందర్, ప్రవీణ్‌కుమార్, సిద్ధార్థ, చింతల నవీన్, అంజయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

'లక్షలమంది కార్యకర్తలు భాగస్వాములు కావడం విశేషం'

చిక్కడపల్లి: పది లక్షలమంది బూత్ కార్యకర్తలు కార్యక్రమంలో భాగస్వాములు కావడం దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి అని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన 'మేరాభూత్..సబ్‌సే మజ్‌బూత్' కార్యక్రమాన్ని టెలివిజన్, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రసారం చేశారని ఈ కార్యక్రమాన్ని డివిజన్‌లోని బూత్‌స్థాయి కార్యకర్తలతో కలసి ఆమె వీక్షించారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో బీజేపీ అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అధికారం చేపడుతుందని కార్పొరేటర్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నగర యువ నాయకులు వినయ్‌కుమార్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ప్రకాష్‌యాదవ్, నవీన్‌కుమార్, నర్సింహ, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

కాచిగూడ: ముదిరాజ్‌లపై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం జాతీయ నాయకులు పొట్లకాయల వేంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణగూడలో ఆయన ముదిరాజ్ సంఘం నేతలు ప్రకాష్, సురేందర్, శ్రీకాంత్, శారద, మధు, నీలం శ్రీనివాస్‌లతో కలిసి మాట్లాడారు. ముదిరాజ్‌లను కించపరిచేలా మాట్లాడిన పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రైలు ఢీకొన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

కాచిగూడ: రైలు ఢీకొని తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిన్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్‌కు చెందిన నర్సింహ్మ(25) ఉప్పుగూడ రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలని ధర్నా



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

అంబర్‌పేట: నియోజకవర్గ ప్రజలకోసం మూసీ పరివాహక ప్రాంతంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టారు. మంగళవారం మూసీ సమీపంలో నిర్మిస్తున్న 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహేందర్ హాజరై మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేదలు డబుల్‌బెడ్‌రూమ్‌ల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారన్నారు. స్థానిక ప్రజలు నగరానికి దూరంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తే వారి జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. ఇప్పటికైనా మూసీ పరివాహక ప్రాంతంలో అనువైన స్థలం సేకరించి పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు రాములు, సుబ్బారావు, జబ్బార్, రాయిస్, రఘునాయక్ తదితరులున్నారు.

పరస్పర సహకారంతో కార్యక్రమాల నిర్వహణ



ఆదిత్యను సన్మానిస్తున్న టీబీఎస్ఎస్ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు

నల్లకుంట: బ్రాహ్మణ జాతి సంక్షేమం కోసం ఉభయ రాష్ట్రాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం (ఏపీబీఎస్ఎస్), తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి (టీబీఎస్ఎస్) పరస్పర సహకారం, ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు తెలిపారు. పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి చేపట్టే ఏ కార్యక్రమాలైనా ప్రాంతీయ బేధాలు లేకుండా కలిసి నిర్వహిస్తామన్నారు. సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య నివాసంలో మంగళవారం టీబీఎస్ఎస్ ప్రతినిధులు, ఏపీబీఎస్ఎస్ సమాఖ్య అర్చకపురోహితులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి ఏపీబీఎస్ఎస్ ఆధ్వర్యంలో నూతన పంచాంగం పుస్తకాలను ఆవిష్కరించారు. టీబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంత్రి సునీల్, ఏపీబీఎస్ఎస్ సమాఖ్య అర్చక పురోహిత అధ్యక్షుడు లక్ష్మీనారాయణశర్మ, రవికిరణ్, ప్రచార కార్యదర్శి శ్రీనిధిరఘు తదితరులున్నారు.

పేదల అభ్యున్నతికి కేంద్రం కృషి



బాగ్‌అంబర్‌పేటలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: దేశంలో పేదల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం నిర్మాణాత్మకంగా కృషి చేస్తుందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు తెలిపారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్‌లో చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ఆయన విచ్చేసి ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. రేషన్‌బియ్యం, వైద్యం, విద్య, రవాణ, రైతు సంక్షేమం వంటి రంగాల్లో కేంద్రప్రభుత్వం చేసిన కృషిని గౌతమ్‌రావు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగభూషణం చారి, ఆనంద్‌గౌడ్, యశ్వంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో..

బాగ్‌అంబర్‌పేట డివిజన్ శాంతినగర్‌లో చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి కార్పొరేటర్ పద్మవెంకట్‌రెడ్డి హాజరై ఇంటింటికి మోదీ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చుక్క జగన్, రమేష్ ముధిరాజ్, దత్తు, స్వామి, యాదగిరి, బాలకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ: బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోకి అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ భాగంగా మంగళవారం కాచిగూడ డివిజన్ బర్కత్‌పురలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తుండటంతో కొత్త పథకాలతో సీఎం కేసీఆర్ మరోమారు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు ప్రమోద్‌మానియా, చంద్రశేఖర్, సూర్యప్రకాష్‌సింగ్, శ్యామ్‌రాజ్, యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హెలన్ కెల్లర్‌కు ఘననివాళి



హెలన్ కెల్లర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వల్లభనేని ప్రసాద్ తదితరులు



మాసపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బదిరుల, అంధుల ఆశాజ్యోతి హెలన్ కెల్లర్ 143వ జయంతి సందర్భంగా బాగ్‌లింగంపల్లిలో 'డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్' (డీఎస్‌డీ) రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా హెలన్ కెల్లర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్ మాట్లాడుతూ.. హెలన్ కెల్లర్ బదిరులు, అంధులకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వికలాంగుల ఉద్యమసారథిగా ప్రపంచస్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొంది ఎందరికో స్ఫూర్తినిచ్చారన్నారు. డీఎస్‌డీ నేషనల్ కో–కన్వీనర్ భారతి, కాటమోనీ వెంకటేష్‌గౌడ్, కిషోర్, నవాజ్‌ఖాన్, ఆంజనేయులు, సత్యనారాయణ, మున్నీసాబేగం, సునీత తదితరులున్నారు.

దివ్యాంగుల మాసపత్రిక ప్రత్యేక సంచిక..

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల వాయిస్ మాసపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం బదిరుల ఆశాజ్యోతి హెలర్ కెల్లర్ 143వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ.. దేశంలో 15–20 శాతం మంది వినికిడి, మాట సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారన్నారు. దివ్యాంగులు, బదిరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేయాలన్నారు. నాయకులు శశిధర్‌రెడ్డి, కె.నాగేందర్, ఉమర్‌ఖాన్, కె.వెంకట్, ఆర్.వెంకటేష్, యశోద, ఉపేందర్ తదితరులున్నారు.

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి..

చిక్కడపల్లి: దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని లయన్స్ క్లబ్ గవర్నర్ ఎం.ప్రేమ్‌కుమార్ అన్నారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగుల హక్కుల సారథి హెలెన్ కెల్లర్ 143వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీలను కోరారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు దళిత బంధు మాదిరిగానే దివ్యాంగుల బంధు ఇవ్వాలని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. దివ్యాంగులకు దుప్పట్లు, టీషర్టులు పంపిణీ చేశారు.

గ్రీన్ చానల్ ద్వారా లైవ్ ఆర్గాన్ తరలింపు

రాంగోపాల్‌పేట: హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి వరకు గ్రీన్ చానల్‌ను ఏర్పాటు చేసి 27 నిమిషాల్లో లైవ్ ఆర్గాన్ (లివర్) తరలించారు. వివరాల్లోకి వెళితే బ్రెయిన్ డెడ్‌కు గురైన వ్యక్తి లైవ్ ఆర్గాన్ లివర్‌ను మంగళవారం రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు తీసుకుని వచ్చారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి వీటిని ఈ సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఈ మార్గంలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2.12 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లైవ్ ఆర్గాన్‌తో అంబులెన్స్ బయలుదేరిన అంబులెన్స్ 2.39 నిమిషాలకు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చేరుకుంది. సైబరాబాద్, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి లైవ్ ఆర్గాన్‌ను తరలించి చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడారు. ఇప్పటి వరకు 9 సార్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గ్రీన్ చానల్ ద్వారా లైవ్ ఆర్గాన్‌ను తరలించినట్లు అదనపు కమిషనర్ (ట్రాఫిక్) సుధీర్‌బాబు తెలిపారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్లో ఈ నెల 28 (నేడు) ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్టు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన పుట్టిన రోజు పురస్కరించుకుని రాజకీయాలకతీతంగా సికింద్రాబాద్ ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామన్నారు. గడచిన మూడు దశాబ్దాలుగా సికింద్రాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 7 గంటల నుంచి ప్రారంభమ య్యే సమ్మేళనానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సహా పలువురు పీసీసీ నాయకులు హాజరవుతారన్నారు.